తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
11 ఆగస్ట్ 2026



# విద్యాశాఖాధికారులా.. మజాకానా...!?



**ఆ స్కూల్ నుండి తిరిగి ఆ స్కూల్‌కే డిప్యూటేషన్**
**ఒక్కర్ని కాదు ఏకంగా ఇద్దర్ని..**
**స్కూల్ అసిస్టెంట్ విధుల్లో ఎస్జీటిలు**

రంగారెడ్డి జిల్లాలో అక్రమ మార్గంలో అడ్డదిడ్డంగా డిప్యూటేషన్లు ఇచ్చారు. విద్యాశాఖ అధికారులు ఏ ఉపాధ్యాయులకు ఎందుకు డిప్యూటేషన్ ఇస్తున్నారో కూడా అర్థం కాని రీతిలో వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు విద్యారంగ వ్యవస్థపై అధికారులకు ఏ రకమైన అవగాహన ఉందో ఇట్టే అర్థమవుతుంది.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని దామరగిద్ద ప్రాథమికోన్నత పాఠశాల నుండి తిరిగి ఆ పాఠశాలకే విద్యాశాఖ అధికారులు ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ఇచ్చారు. అదే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సి.ఆంజనేయులు డి.కిరణ్ కుమార్ ను తిరిగి అదే పాఠశాలకు ఇద్దరినీ డిప్యూటేషన్ ఇచ్చారు. ఈ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకూ మొత్తం 56 మంది విద్యార్థులు తమ చదువును కొనసాగిస్తున్నారు. ఆరుమంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాల నుండి వసంత కుమారి అనే ఉపాధ్యాయురాలిని ముచ్చింతల్ కు డిప్యూటేషన్ ఇచ్చారు. అధికారులు అంతకే ఆగకుండా ఇదే పాఠశాలలో పనిచేసే మరో ఇద్దరు ఉపాధ్యాయులు సి.ఆంజనేయులు (ఎస్జిటి), డి.కిరణ్ కుమార్(ఎస్జిటి)ని తిరిగి ఇదే పాఠశాలకు డిప్యూటేషన్ ఇవ్వడంతో ఒరిజినల్ పోస్టింగ్ అక్కడే ఉండి తిరిగి అదే పాఠశాలలో డిప్యూటేషన్ తీసుకొని అక్కడే పని చేస్తున్నారు.

ఈ ఇద్దరు ఉపాధ్యాయులు దీనిపై విద్యాశాఖ అధికారుల పనితీరు ఇలా ఉంది అంటూ విద్యార్థి ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధికారుల తీరుపై విమర్శలు కురిపిస్తున్నారు.

## ఆ ఆర్డర్ అలా ఎందుకు పడిందో తెలియడం లేదు

**పాఠశాల హెడ్ మాస్టర్, సంగీత**

తమ పాఠశాలకు సంబంధించి డిప్యూటేషన్ ఆర్డర్ లో అలా ఎందుకు వచ్చిందో తనకే అర్థం కాలేదని, స్థానిక ఎంఈఓతో మరోసారి క్లారిటీ తీసుకుంటామని పాఠశాల హెడ్ మాస్టర్ సంగీత అన్నారు. స్కూల్ అసిస్టెంట్ విధుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులు విద్యను బోధించడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం.

# ఫోర్‌లైన్ రోడ్డు పనులు ప్రారంభించాలి

**మంత్రి కోమటిరెడ్డికి మర్రి నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి ఇ.పట్నం చౌరస్తాలో మంత్రి కోమటిరెడ్డికి స్వాగతం**



**రంగారెడ్డి, ఆగస్టు 10 (జనం సాక్షి) :** నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న వరుణయాగానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చౌరస్తాలో పీసీసీ రాష్ట్ర నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం (ఖానాపూర్ గేట్) నుంచి గురునానక్ కాలేజీ మీదుగా మాల్ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో కూడిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సూచించారు . ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, కూలీలు తదితర వేలాది మంది హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండటంతో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, అదే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల తక్కలపల్లి వార్డు మెంబర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫోర్‌లైన్ రోడ్డు పనులను సెంట్రల్ లైటింగ్‌తో కలిపి తక్షణమే ప్రారంభించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

**మధ్యాహ్న భోజనానికి గ్యాస్ సిలిండర్లు ..**

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వంట సిబ్బందికి గ్యాస్ సిలిండర్లు అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరగా.. స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గ్యాస్ సిలిండర్లు అందించేలా తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రికి కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగస్టు10(జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్, మైలార్దేవ్‌పల్లి డివిజన్లలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా



**కేశంపేట ఆగస్టు 10 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బలిజరాళ్ల తండాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హర్ ఘర్ తిరంగా మండల ఇన్చార్జ్, మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, సమైక్యతను పెంపొందించడం తో పాటు జాతీయ జెండా పట్ల గౌరవాన్ని పెంచడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. ప్రజలు తమ ఇండ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రోల్ల రాధిక, నియోజకవర్గ ధార్మిక సేల్ కన్వీనర్ పసుల నరసింహా యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, హర్ ఘర్ తిరంగా మండల కో కన్వీనర్ కంచుకోట మహేష్, మండల జనరల్ సెక్రెటరీ కల్వకోలు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నర్సింలు , సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి , తలసాని పవన్ కుమార్ రెడ్డి వీరేందర్ నాయక్ పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట, ఆగస్టు 10 (జనంసాక్షి) :** మండల పరిధిలోని దేవుని గుడి తండా గ్రామపంచాయతీకి చెందిన రాత్లావత్ శీల్లీ మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వి. సుజాత హనుమంతు నాయక్ 3 వేల, మాజీ ఉపసర్పంచ్ వి. కిషన్ నాయక్ 2 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

## తాండూరులో హర్ ఘర్ తిరంగా ఉత్సాహం



**తాండూరు అగస్టు 10(జనంసాక్షి)** దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తాండూరులో బిజెపి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు గర్వంగా ఐక్యతను చాటుతూ దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. జాతీయ భావంతో ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాల్సిందిగా కోరారు. త్రివర్ణ పతాకం మన స్వాతంత్ర్యానికి, త్యాగాలకు గుర్తు అని, దాన్ని గౌరవంగా ఎగరేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఊరడి నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ఉపాధ్యక్షులు చిదిరి ప్రకాష్, వడ్డే సాయిలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ పండుగను ప్రజలందరూ కుటుంబ సమేతంగా జరుపుకుని దేశభక్తిని చాటాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## సహజ వ్యవసాయం చేసేందుకు ఇది తొలి అడుగు



**తాండూరు అగస్టు 10(జనంసాక్షి)** ఉదయాన్నే పొలానికి వెళ్లే రైతు చేతిలో ఎరువుల సంచి కాకుండా, గోమాత ఆశీర్వాదం ఉంటే… పంట ఎలా ఉంటుందో ఊహించారా. అలాంటి ఆలోచనతోనే రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ మరియు తాండూరు గోశాల సేవా సమితి ఒక నిర్ణయం తీసుకున్నాయి. తాండూరు చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ఉచితంగా కోడెలను అందించాలని, ఈనెల 15వ తేదీ. తాండూరు గోశాల ఆవరణ. అక్కడికి చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు తరలిరానున్నారు. వారి చేతుల్లోకి కోడెలు వెళ్లనున్నాయి. రసాయన ఎరువులకు బదులుగా సహజ వ్యవసాయం చేసేందుకు ఇది తొలి అడుగు కాబోతోంది.ఈ రోజుల్లో భూమి బలహీనపడిపోతోంది. మళ్లీ దాన్ని బలంగా మార్చాలంటే గో ఆధారిత వ్యవసాయమే దారి" అని గోశాల ప్రధాన కార్యదర్శి మన్మోహన్ సారడా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ సీఈవో బియ్యని శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఆయనే స్వయంగా రైతులకు కోడెలను అందజేయనున్నారు.కోడెలు అంటే కేవలం వ్యవసాయానికే కాదు. గ్రామీణ జీవితానికి, మట్టికి, మనిషికి మధ్య ఉన్న బంధానికి గుర్తు. ఆ బంధాన్ని మళ్లీ బలపరచడమే ఈ పంపిణీ వెనుక ఉద్దేశమని నిర్వాహకులు అంటున్నారు. 15వ తేదీన తాండూరు గోశాలలో జరగబోయే ఈ కార్యక్రమం, ఒక చిన్న గ్రామం నుంచి సహజ వ్యవసాయ ఉద్యమానికి నాంది పలికే అవకాశం ఉంది.రైతన్నలు ఈ అవకాశాన్ని వదులుకోకుండా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని గోశాల సేవా సమితి పిలుపునిచ్చింది.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం

### చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో దాతలు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తమ సొంత ఖర్చులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాలలోని వంటగది, భవనం ముందు భాగంలో పెయింటింగ్ పనులు చేయడంతో పాటు బోధనా గదిలో గోడ నిర్మాణం చేపట్టారు. విద్యార్థుల సౌకర్యార్థం 10 ట్యూబ్‌లైట్లు, 2 సీలింగ్ ఫ్యాన్లు, 2 టేబుల్ ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి దంపతులకు విద్యార్థులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్‌పర్సన్ వారి చదువు, పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా ఖర్చు చేసి వసతులు కల్పించిన గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ లను ఆమె అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో దాతల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరింత మంది దాతలు ముందుకొచ్చి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణానాయక్, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వడ్ల ఆనంద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### నిత్యావసర ధరలు తగ్గించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి, జిల్లా అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ



**చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి)** నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే.రామస్వామి, జిల్లా అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపులో భాగంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే.రామస్వామి మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. రోజురోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికులకు 12 గంటల పని దినాలు వచ్చే ప్రమాదం ఉందని, అందుకు అనుగుణంగా వేతనాలు పెరగవని పేర్కొన్నారు. కార్మికులకు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కులు కూడా దెబ్బతినే అవకాశం ఉందని, యజమానుల వద్ద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండి నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మక్బూల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు అశోక్, బీటీసీ మండల అధ్యక్షుడు జె.శ్రీను, బీటీసీ నాయకుడు శ్రీనివాస్, భవన నిర్మాణ రంగ కార్మికులు బాబు, హనుమంతు, లలిత, వెంకటమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా.. ప్రారంభించిన మండల అధ్యక్షుడు లక్ష్మీ కాంత్ రెడ్డి

### ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి జాతీయ ఐక్యతను చాటాలి : కక్కునూరు వెంకటేష్ గుప్తా



**కొందుర్గు (జనంసాక్షి) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొందుర్గు మండలంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాట్లాడుతూ ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయ ఐక్యత, సమైక్యతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. "ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలి… ప్రతి గుండెలో భారతదేశం నిలవాలి. జాతీయ జెండా మన గౌరవానికి, మన ఐక్యతకు ప్రతీక. ప్రతి కార్యకర్త తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా దేశభక్తిని చాటాలని ఆయన అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు మువ్వన్నెల జెండాతో కళకళలాడేలా కార్యకర్తలు ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం, కో కన్వీనర్ కార్తిక యాదవ్, సీనియర్ నాయకులు గుండేటి శివారెడ్డి, సున్నాల అంజయ్య, కారుకొండ సుధాకర్, లొద్దిల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్, రఘునాథ్ రెడ్డి, గోపి నర్సింలు, గాలి శివకుమార్, శ్రీనివాస్, వెంకటేష్, గిరి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## బాధిత రైతులను పరామర్శించిన ఎమ్మెల్సీ

**కేశంపేట ఆగస్టు 10 (జనం సాక్షి ) :**

మండల పరిధిలోని లింగం ధన గ్రామానికి చెందిన నాగిళ్ల కృష్ణ, నాగిళ్ల జంగయ్య, నాగిళ్ల నర్సింహాలకు చెందిన గడ్డివాములు కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి బాధిత రైతులను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని రైతులకు అండగా నిలిచారు. తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగందన సర్పంచ్ నాగిళ్ల వెంకట్, ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య, పోమాల్ పల్లి సర్పంచ్ బి.స్వప్న భూపాల్ రెడ్డి, తూర్పు గడ్డ సర్పంచ్ తార్య నాయక్, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, తోట ఆంజనేయులు, కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు మధుసూదన్ గౌడ్, రామ్ రెడ్డి, మురళీ మోహన్, సుదర్శన్ గుప్తా , తిరుపతి, సహదేవ్, శివకుమార్ యాదవ్, రామస్వామి, శశి, కృష్ణయ్య, జంగయ్య, నరసింహ, సుకుమార్ రెడ్డి , గోపాల్ గౌడ్, బాలస్వామి, శ్రీను, భరత్, హరీష్, సతీష్, అంజయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## యాలాలలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**యాలాల అగస్టు 10( జనంసాక్షి ) :** యాలాల్ మండలంలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాలాల్ గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంజర్ల విజయలక్ష్మి యాదవ్ విజయక్క శ్రీమంత కానుక కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ మహిళలకు గడప గడప కి వెళ్లి శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు.తదుపరి బాలింతలకు జననికిట్స్అందజేశారు.అనంతరం యాలాల్ నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని



దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులను వాడటం మానేసి, పునర్వినియోగ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ తరఫున తయారు చేయించిన బ్యాగులను యాలాల్ ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ, తాండూర్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి వెళ్లి గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహిస్తూ, జనని కిట్స్ అందించడంతో పాటు ప్రజలకు సిపిఆర్ శిక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, ప్రకాష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, కమ్మరి శేఖర్,అమ్రేష్ ముదిరాజ్, నర్సిములు మలిగేరి,బల్ రాజ్,చిట్లపల్లి రవి,సురేష్, మంగలి అనంతమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఫార్మాసిటీ భూబాధితులకు నేడు పట్టాల పంపిణీ

### తహసిల్దార్ అయ్యప్ప

**యాచారం, ఆగస్టు 10 (జనం సాక్షి ):** ఫార్మాసిటీ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన నాలుగు గ్రామాల రైతులకు నేడు పట్టా డాక్యుమెంట్లు పంపిణీ చేయనున్నట్లు యాచారం తహసిల్దార్ అయ్యప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం లోని శాస్త్రా గార్డెన్స్‌లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బాధితులకు వారి చేతుల మీదుగా పట్టా పత్రాలను అందజేస్తారని వెల్లడించారు. ఫార్మాసిటీ ప్రాజెక్టు కోసం తమ భూములను త్యాగం చేసిన రైతులకు పరిహారంగా ఈ డాక్యుమెంట్లు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన నాలుగు గ్రామాల రైతులందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా, నిర్ణీత సమయానికి వేదిక వద్దకు చేరుకుని తమ పట్టా పత్రాలను సేకరించుకోవాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల్లో ఎస్ఐఆర్‌పై గ్రామసభలు

### ఓటర్ల జాబితాపై వివరాలు వెల్లడించిన బీఎల్ఓలు

### మండలంలో 100 శాతం ప్రక్రియ పూర్తి

**ధారూర్ ఆగస్టు10(జనంసాక్షి) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) గ్రామసభల్లో చదివి వినిపించారు. జాబితాలో ఉన్న



వివరాలతో పాటు తొలగింపునకు సంబంధించిన అంశాలను ప్రజలకు వివరించారు.గ్రామసభల్లో భాగంగా మరణించిన ఓటర్లు,ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్న (డబుల్) ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు,ఆయా గ్రామాలతో సంబంధం లేని ఓటర్ల వివరాలను బీఎల్ఓలు వెల్లడించారు.ఆయా వివరాలను ప్రజల సమక్షంలో చదివి వినిపించి,అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే తెలియజేయాలని కోరారు. మండల పరిధిలో ఎస్ఐఆర్‌కు సంబంధించిన ప్రక్రియను 100 శాతం పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను సంబంధిత అధికారులకు సమర్పించారు. గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితాపై ప్రజలకు మరింత అవగాహన కల్పించడంతో పాటు, జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు అవకాశం కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు.గ్రామసభలకు ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్తులు హాజరయ్యారు.



## రూ.2.5 లక్షలతో 1వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల 1వ వార్డులో రూ.2.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె కౌన్సిల్ దూత మల్లేష్, మున్సిపల్ కమిషనర్ యాదగిరితో కలిసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, ఎం డి.జాంగిర్, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రమేష్ కు ఘనంగా సన్మానం




**మర్పల్లి ఆగస్టు 10 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన యు రమేష్ కుమార్ ను బిజెపి జిల్లా నాయకులు మల్లేష్ యాదవ్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో బిజెపి మర్పల్లి మండల నాయకులతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కూడా సమోచిత స్థానం ఉంటుందన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ పార్టీ కోసం చేసిన ప్రతిఫలం నేడు లభించింది అన్నారు. ఆయన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం యువతలో మరింత జోష్ నింపుతుందని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షుడు మధుకర్, కుడుగుంట గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, సుభాష్, రాజు, శ్రీధర్ రెడ్డి, జైపాల్, రాజేష్, జగన్, సంగమేశ్వర, మధు, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు అగస్టు 10(జనంసాక్షి) :** రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా నియమితులైన వడ్డే శ్రీనివాస్ ని, వైస్ చైర్మన్ షేక్ కాశీం ని మరియు నూతన డైరెక్టర్లను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పారదర్శక లావాదేవీలు, మార్కెట్ అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వడ్డే శ్రీనివాస్ గారు, వైస్ చైర్మన్ షేక్ కాశీం, డైరెక్టర్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### ఎస్ఐ అబ్దుల్ రావూఫ్

**మర్పల్లి ఆగస్టు 10 (జనంసాక్షి)** నేరాల నియంత్రణ కేసుల చేతనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని మర్పల్లి ఎస్ఐ అబ్దుల్ రావూఫ్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో 6 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని గ్రామాల్లో ఏ చిన్న ఘటన జరిగిన సీసీ కెమెరాలు ద్వారా వెంటనే తెలుసుకోవచ్చు అన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఇతర గ్రామస్తులు ముందుకు రావాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరా రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తులు సమాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల సమాచారం పోలీసు వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయత్రి గోవర్ధన్, ఉపసర్పంచ్ రాణీ శ్రీనివాస్, ప్రశాంత్, మైసయ్య, యేసయ్య, నర్సింలు, ప్రభాకర్, రామచంద్రయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా యు. రమేశ్ కుమార్



### రాష్ట్ర అధ్యక్షుడితో భేటీ

**తాండూరు అగస్టు 10(జనంసాక్షి)**భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన యు. రమేశ్ కుమార్ సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం రమేశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ బాధ్యతల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ ముఖ్య నేతలు పాల్గొని నూతన అధ్యక్షులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లాలో బీజేపీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. సమిష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని వారు అన్నారు. జిల్లా పరిధిలోని పరిగి, వికారాబాద్, తాండూర్ అనే మూడు నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, అందరి భాగస్వామ్యంతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నాయకులు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో కర్ణం ప్రహ్లాద రావు, మాధవరెడ్డి, శివరాజ్, గిరామోని శ్రీనివాస్, శంకర్ నాయక్, సాహు, శ్రీలత, శ్రీధర్ రెడ్డి, వీబీ రెడ్డి, మారుతీ కిరణ్, మిట్ట పరమేశ్వర్, వడ్ల నందు, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, బాలేషం, విజయ్ కృష్ణ ముదిరాజ్, భద్రశ్వర్, కేశవ్లు, యాదవ్, నాగారం మల్లేశం, శిరీష, రాజేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జైల్ భరో సక్సెస్

## ఇబ్రహీంపట్నంలో రస్తారోకో రోడ్డుపై బైఠాయించి నిరసన

**రంగారెడ్డి, ఆగస్టు 10(జనంసాక్షి) :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ శక్తులు, మతోన్మాదం నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను వేగవంతం చేస్తోందని మండిపడ్డారు. లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్‌ను నోటిఫై చేయడం, విద్యుత్ సవరణ బిల్లులు, విత్తన చట్టాల ప్రతిపాదనల ద్వారా కార్మిక, రైతాంగ హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను రద్దు చేశారని తెలిపారు. రోజువారి పనిదినాన్ని 12 గంటలకు పెంచే స్వేచ్ఛను యాజమాన్యాలకు ఇచ్చారని విమర్శించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్‌ను, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో





కనీస మద్దతు ధర అమలు కాకపోవడం వల్ల రైతులు ఏటా లక్షల కోట్లు నష్టపోతున్నారని తెలిపారు. చట్టబద్ధమైన మద్దతు ధర కల్పించాలని కోరారు. ఉపాధి హామీ చట్ట మార్పులు, ఆహార భద్రత చట్ట సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతూ, విపరీతమైన ధరల పెరుగుదలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రుద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, స్వప్న, ఎల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు ముసిలయ్య, బుగ్గరాములు, రావుల జంగయ్య, తావు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య, కందుకూరి జగన్, జిల్లా ఉపాధ్యక్షులు చాతళ్ల జంగయ్య, సైదమ్మ, కుమార్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరంగ్, శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జల మహేష్, కంబాలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో జైల్‌భరో.. పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సీతారాములు

**హయత్‌నగర్, ఆగస్టు 10 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో ఎల్బీనగర్ చౌరస్తాలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సీతారాములు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల కార్మికుల హక్కులకు భంగం కలుగుతుందని సీతారాములు అన్నారు. లేబర్ కోడ్‌ల అమలుతో 12 గంటల పని విధానం వచ్చే అవకాశం ఉందని, కార్మికులకు సామాజిక భద్రత, సమ్మె చేసే హక్కులు దెబ్బతింటాయని పేర్కొన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటు, కార్మికుల తొలగింపుపై కఠిన నిబంధనలు తీసుకురావడాన్ని ఆయన వ్యతిరేకించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, విద్యుత్ విధానాలు రైతులు, సామాన్య ప్రజలపై భారాన్ని మోపేలా ఉన్నాయని విమర్శించారు. నూతన విద్యుత్ విధానం అమలైతే స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ చార్జీలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు,



ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి. జగదీష్, ఎస్. రామ్మోహన్, ఎం. వీరయ్య, సహాయ కార్యదర్శులు ఏ. దేవేందర్, ఆలేటి ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్. కృష్ణయ్య, శేఖర్ యాదవ్, బీసీడబ్ల్యూయూ జిల్లా అధ్యక్షుడు బి. చైతన్య, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. నరహరి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కే. రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ, యాదగిరి చారి, సంధ్య, బి. కనకయ్యతో పాటు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి అండగా సుధీర్ రెడ్డి

### సీఎం సహాయనిధి ద్వారా రూ.2.60 లక్షల ఎల్ఓసీ మంజూరు

**హయత్ నగర్, ఆగస్టు 10 (జనం సాక్షి) :** బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడీలో నివాసం ఉంటున్న ప్రసాద్ ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రసాద్ వైద్య చికిత్సకు అవసరమైన వివరాలను సేకరించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేయించారు. దీంతో రూ.2,60,000 విలువైన ఎల్ఓసీ మంజూరైంది. మంజూరైన చెక్కును బాధితుడి భార్య ధన లక్ష్మికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం తనకు ఎంతో



సంతృప్తినిస్తుందని అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు వివిధ సందర్భాల్లో సహాయం చేసే అవకాశం లభించిందని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. బాధితుడి భార్య ధనలక్ష్మి మాట్లాడుతూ తమ భర్త ఆరోగ్య సమస్యపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. చికిత్స కోసం చెక్కు అందజేసి తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆయన సహాయాన్ని జీవితాంతం మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారస హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, పండల రాజశేఖర్, మంద రాజశేఖర్ రెడ్డి, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీర్వాదంతో తాండూరు నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు అగస్టు 10(జనంసాక్షి)** తాండూర్ పట్టణంలో ఘనంగా జరుగుతున్న శ్రీ కాళికా దేవి బోనాల జాతర"లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం జాతర సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవలో భక్తి శ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లి కాళికాదేవి ఆశీర్వాదంతో తాండూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతికి, భక్తికి ప్రతీక. అమ్మవారి దయతో రైతులకు మంచి పంటలు పండాలి, ప్రజలకు ఆరోగ్యం, ఐక్యత కలగాలి" అని అన్నారు.జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయించామని, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తి గీతాలు, డప్పులతో పట్టణమంతా భక్తి వాతావరణం నెలకొంది.

# చిట్టి గిద్ద గ్రామ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు

**నవాబు పేట్ ఆగస్టు 10 ( జనం సాక్షి) :** నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో సోమవారం అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మహిళలు నిత్యం బోనాలతో చిట్టిగిద్ద గ్రామాలలో గ్రామ సర్పంచి పోతురాజు శ్రీధర్ రావు, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి సహకారంలో వర్షం కురిసి పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దరువులవిన్యాసాలు డప్పుల వాయిద్యాలతో సంబంధించి గ్రామంలో పండగ వాతావరణం నేలకుంది గ్రామంలోని ప్రజలందరూ ప్రతి ఇంటి నుండి మహిళలు నూతన వస్త్రాలు ధరించిబోనం నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉన్నట్లయితే మళ్లీ ప్రతిసారి ఇలాగనే అమ్మవారికి బోనం నిర్వహించి నైవేద్యం చేస్తామని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ అనుసుజ పంచాయతీ వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శి గ్రామం పెద్దలు ద్వాక్రా



మహిళలు అమ్మలు అక్కలు ఆదర్శంగా అంగరంగ వైభవంగా ఆడుకుంటూ పాడుకుంటూ అమ్మవారికి బోనం సమర్పించారు.

# తాండూర్ ఎయంసి డైరెక్టర్‌గా ఉప్పలి నర్సిములు



**తాండూరు (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రానికి చెందిన ఉప్పలి నర్సిములుని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమిస్తూ తాండూర్ ఎమ్మెల్యే బీ. మనోహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఉప్పలి నర్సిములు మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బీ. మనోహర్ రెడ్డి కి, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకాలు ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, పారదర్శకంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# స్థల వివాదం.. వ్యక్తి ఆత్మహత్య

### గొడవతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగిన శాంతకుమార్

### నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి.పోలీసులకు ఫిర్యాదు

**ధారూర్ ఆగస్టు 10(జనంసాక్షి) :** ఇంటి ముందు ఖాళీ స్థలం విషయంలో ఇరువర్గాల మధ్య కొంతకాలంగా జరుగుతున్న వివాదం విషాదానికి దారితీసింది. ధారూర్ మండలం గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన శాంతకుమార్.పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ రాఘవేందర్.వివరాల ప్రకారం.గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన భూమని నిర్మల,ఆమె బంధువు భూమని మల్కప్ప కుటుంబాల మధ్య ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలం విషయంలో గత కొన్ని రోజులుగా వివాదం కొనసాగుతోంది.ఈ విషయమై గ్రామంలో పంచాయతీ పెట్టినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని గొడవను అడ్డుకునే క్రమంలో ఆగస్టు 2న ఇదే స్థలం విషయమై భూమని మల్కప్ప,భూమని మంగమ్మ, భూమని మల్లయ్యలు నిర్మలతో గొడవకు దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ క్రమంలో అక్కడికి వచ్చిన శాంతకుమార్ వారిని ప్రశ్నించడంతో అతనితోనూ వాగ్వాదం జరిగినట్లు దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శాంతకుమార్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులు తెలిపారు.కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శాంతకుమార్ సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు ధారూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.



# బాల్ రెడ్డి గూడెం గ్రామంలో ఘనంగా అమ్మవారి బోనాలు ఊరేగింపు

**మోమిన్‌పేట , ఆగస్టు 10,, (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని బాల్ రెడ్డి గూడెం గ్రామంలో సోమవారం పోచమ్మ తల్లి బోనాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో గొల్ల బీర్ల పోతురాజు విన్యాసాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంతరెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో బోనాలు ఊరేగిస్తూ అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి బోనాల పండుగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ వెంకటయ్య, నాయకులు సాయి జీప్ రెడ్డి, నర్సింలు మోహన్ రెడ్డి విట్టల్ రెడ్డి విజయేందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి వినోద్ నాని బాలయ్య, అశోక్ మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పట్టపగలే అక్రమ ఇసుక రవాణా.. అధికారుల నిఘా ఏదీ.?

### సీసీ కెమెరాల్లో రికార్డవుతున్నా చర్యలు శూన్యం

### రోజుకు ఐదారు ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నారంటూ స్థానికుల ఆరోపణలు

### మంచెన్‌పల్లి నుంచి నాగసముందర్‌కు యథేచ్ఛగా రవాణా?

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజల డిమాండ్

**ధారూర్,ఆగస్టు10(జనంసాక్షి) :** మండలంలోని నాగసముందర్ గ్రామానికి మంచెన్‌పల్లి వైపు నుంచి పట్టపగలే ఇసుక తరలింపు జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రతిరోజూ సుమారు ఐదు నుంచి ఆరు ట్రిప్పుల వరకు ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని,అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టపగలే రవాణా.. నిఘా ఏదీ.?**

ఇసుక రవాణా రహస్యంగా కాకుండా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇసుక తరలింపు నిబంధనలకు అనుగుణంగా జరుగుతోందా.? వాహనాలకు అనుమతులు ఉన్నాయా.?ఇసుక తవ్వకాలకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా.?అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు.

**రోజుకు ఐదారు ట్రిప్పులంటూ ఆరోపణలు**

మంచెన్‌పల్లి నుంచి నాగసముందర్ వైపు రోజూ ఐదారు ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



**సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేయాలి**

నాగసముందర్ గ్రామంలో ఇసుక వాహనాల రాకపోకలకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్‌ను అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక తవ్వకాలు,రవాణా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.వాహనాల అనుమతులు,ఇసుక రవాణా పర్మిట్లు, తవ్వకాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నాగసముందర్‌లో కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఇసుక రవాణాపై ధారూర్ మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# కోట్‌పల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా బోయిని నర్సింలు ఏకగ్రీవం



**కోట్‌పల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):** కోట్‌పల్లి మండల ఉప సర్పంచ్‌లు తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగేందుకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చాపల మహేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు జి. శివరాజ్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఈ. శ్రీనివాస్ సమక్షంలో మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని నర్సింలు, కొత్తపల్లి గ్రామ ఉప సర్పంచ్ బోయిని నర్సింలును కోట్‌పల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఎన్నికను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.



## విద్యుత్ సమస్య పరిష్కారం

బంట్వారం, ఆగస్టు 10 (జనం సాక్షి) బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామంలో 9వ వార్డులో కరెంటు వైర్లు పాడవడంతో గత కొన్ని రోజులుగా సమస్య నెలకొంది. ఈ సమస్యను స్పీకర్ గడ్డం ప్ర సాద్ కుమార్ దృష్టికి గ్రామ సర్పంచ్ బాలయ్య తీసుకెళ్లగా ప్రసాద్ కుమార్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామానికి వెళ్లి సంబంధిత సమస్యను వెంటనే తీర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాంతో గురువారం విద్యుత్ అధికారులు గ్రామానికి చేరుకొని నూతన వైరు ఏర్పాటు చేసి సమస్యను తీర్చడం జరిగిందని గ్రామ సర్పంచ్ బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్పీకర్ ప్రసాద్ కుమారు విద్యుత్ అధికారుల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ మాణిక్యం, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఈ మలుపు చాలా ప్రమాదకరం సూచిక బోర్డు ఏర్పాటు చేయండి



బంటార్వం ఆగస్ట్ 10 (జనంసాక్షి) : బంటార్వం మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీ పంలో ఉన్న మలుపు అతి ప్రమాదకరంగా మారింది. కనీసం ఇక్కడ సూచిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ మార్గంలో అధికంగా రాకపోకలు సాగు తాయి. వాహనదారులు వేగంగా వస్తున్న సమయంలో మలుపు వద్ద అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. గత వారం రోజుల క్రితం ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురై ఓ వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని విన్నవించినా పట్టించు కోవడం లేదని మండలవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కా రానికి కృషి చేయాలని కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు



మొయినాబాద్,ఆగస్టు10 (జనంసాక్షి) : మొయినాబా.పాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కౌన్సెలర్ విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు ఒక పరిధిలోని గ్రామాల్లో ఆషాఢ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవాల్లో చిన్నారులు సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకోగా.. పోతురాజుల నృత్యాలు భక్తులను అలరించాయి. డప్పు చప్పుళ్లు మేళతాళాల మధ్య గ్రామస్తులు భక్తులను స్వాగతించారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, సమృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.

# బోనాల వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### రామంతాపూర్‌లో ఘనంగా పలారం బండి కార్యక్రమాలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీక: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 10 (జనంసాక్షి) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా రామంతాపూర్‌లో నిర్వహించిన పలు పలారం బండి కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈసీఐఎల్ ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు, భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పిస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన పలారం బండి కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల జీవన విధానంలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో కారు నడిపి మాజీ సైనికుడి మృతికి కారణం

### నలుగురు యువకులు అరెస్ట్



రాజేంద్రనగర్, ఆగస్టు10 (జనంసాక్షి) : మద్యం మత్తులో కారు నడిపి మాజీ సైనికుడి మృతికి కారణమైన ఘటనలో నలుగురు యువకులను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 9,10వ తేదీ మధ్య రాత్రి నలుగురు యువకులు టిఎస్07జెఎస్ 0407 నంబర్ గల ఎక్స్ యువి 300 కారులో లంగర్‌హౌజ్ వైపు బయలుదేరారు. తెల్లవారుజామున 5.15 గంటల సమయంలో సాయి రామ్ టెంపుల్ కమాన్ సమీపంలో కారు అతివేగంగా, ర్యాష్‌గా నడుపుతూ మాజీ ఆర్మీ సైనికుడు దమ్ము రవీందర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవీందర్‌కు వైద్య సహాయం అందించకుండా కారును లాక్ చేసి నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్ర గాయాలతో రవీందర్ మృతి చెందాడు. కారు మరో ద్విచక్ర వాహనంతో పాటు హార్డ్‌వేర్ షాప్ మెట్లను కూడా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీ, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, వాహన వివరాలు, వైద్య ఆధారాలను సేకరించి నిందితులను గుర్తించారు. బ్రీత్ ఆల్కహాల్ పరీక్షల్లో ఉప్పరి వీరేష్‌కు 116, బబ్బురు క్రాంతి గౌడ్ బంటికి 186, కూన వికాస్ గౌడ్‌కు 90 ఎంజీ/100 మి.లీ. బీఏసీ నమోదైంది. దర్బోర్ చందన్ యాదవ్‌కు 0 ఎంజీ/100 మి.లీ. నమోదైంది. అరెస్టైన వారిలో ఉప్పరి వీరేష్ (23), బబ్బురు క్రాంతి గౌడ్ బంటి (31), కూన వికాస్ గౌడ్ (25), దర్బోర్ చందన్ యాదవ్ (26) ఉన్నారు. ప్రమాదానికి కారణమైన ఎక్స్‌యువి 300 కారుతో పాటు నిందితుల మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే వైద్య సహాయం అందించాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు.

## తైక్వాండోలో సత్తా చాటిన చేవెళ్ల విద్యార్థి




చేవెళ్ల, ఆగస్టు 10 (జనంసాక్షి) : క్రీడా ప్రతిభతో చేవెళ్లకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటాడు. కరీంనగర్‌లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో చేవెళ్ల మున్సిపల్ పరిధి పామెన వార్డులోని సంస్కృతి పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థి జి.కుషాల్ రజత పతకం సాధించాడు. చిన్న వయసులోనే తైక్వాండోలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థి కుషాల్ ప్రతిభ, క్రమశిక్షణను పాఠశాల కరస్పాండెంట్ ఏ. శశిపాల్‌రెడ్డి అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. కుషాల్ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఇంద్ర నగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



శంషాబాద్, ఆగస్టు10(జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రాళ్లగూడ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావాలి రాము, కావాలి సంతోష్, కావాలి ఆశ్లేష కుటుంబ సమేతంగా పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు.కావాలి సంతోష బోనం ఎత్తుకుని పోతురాజుల నృత్యాలు, శివసత్తుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కావాలి రాము మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# యుటిఎఫ్ భవనాలు విజ్ఞాన, పోరాట కేంద్రాలు

## టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు చావ రవి

**ముషీరాబాద్, ఆగస్టు 10 (జనం సాక్షి) :** టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయాలు ఉపాధ్యాయుల విజ్ఞాన కేంద్రాలుగా, ఉద్యోగులు నిరుద్యోగుల హక్కుల కోసం పోరాట వేదికలుగా కొనసాగాలని ఎస్‌టీఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. ఈ మేరకు సోమవారం దోమలగూడలోని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో అదనపు భవన నిర్మాణం, ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించి, మూఢనమ్మకాలను తొలగించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతోపాటు విద్యారంగంలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, యూఎస్‌పీసీ ప్రకటించిన నాలుగు దశల పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి అవసరమైన సుమారు కోటి రూపాయలను ఉపాధ్యాయుల విరాళాలతో సమీకరించడం అభినందనీయమన్నారు. విరాళాల ప్రతి రూపాయిని సద్వినియోగం చేసి భవనాన్ని ఉద్యమ కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాండూరు నియోజకవర్గంలో సర్ 100శాతం పూర్తి

## 73.98శాతం ఈఎప్ ల డిజిటలైజేషన్ పూర్తి

## సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు

**తాండూరు, అగస్టు 10(జనంసాక్షి) :** తాండూరు నియోజకవర్గంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ 100శాతం పూర్తయిందని సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు వెల్లడించారు. సోమవారం నాటికి అధికారులు విడుదల చేసిన ఈ ఎప్ ల రిపోర్టు ప్రకారం, నియోజకవర్గంలో మొత్తం 269 పోలింగ్ స్టేషన్లు ఉండగా, మొత్తం ఓటర్ల సంఖ్య 2,52,235గా నమోదైంది. ఈ నివేదిక ప్రకారం మొత్తం 1,86,613 మంది అర్హులైన ఓటర్ల ఈ ఎప్ లు గుర్తించగా, వాటిలో 1,86,613 ఈఎఫ్ ల పంపిణీ కూడా 100శాతం పూర్తయింది. అయితే డిజిటలైజేషన్ మాత్రం 73.98శాతం వరకే జరిగింది.



**మండలాల వారీగా వివరాలు.. :** పెద్దేముల్ 46 పోలింగ్ స్టేషన్లు, 41,326 మంది ఓటర్లు. 33,846 ఈఎప్ లు వెరిఫై చేయగా, డిజిటలైజేషన్ 81.90శాతం. కొట్ పల్లి: 8 పోలింగ్ స్టేషన్లు, 6,315 మంది ఓటర్లు. 5,117 ఈ ఎప్ లు వెరిఫై చేయగా, డిజిటలైజేషన్ 81.06శాతం. తాండూరు రూరల్: 50 పోలింగ్ స్టేషన్లు, 46,983 మంది ఓటర్లు. 35,008 ఈఎప్ లువెరిఫై చేయగా, డిజిటలైజేషన్ 74.52శాతం. తాండూరు అర్బన్: 70 పోలింగ్ స్టేషన్లు, 73,959 మంది ఓటర్లు. 47,645 ఈఎప్ లు వెరిఫై చేయగా, డిజిటలైజేషన్ 64.44శాతం – ఇది నియోజకవర్గంలో అత్యల్పం. యాలాల్ 48 పోలింగ్ స్టేషన్లు, 42,331 మంది ఓటర్లు. 33,183 ఈఎప్ లు వెరిఫై చేయగా, డిజిటలైజేషన్ 78.41శాతం. బషీరాబాద్ 47 పోలింగ్ స్టేషన్లు, 41,321 మంది ఓటర్లు. 31,764 ఈ ఎప్ లు వెరిఫై చేయగా, డిజిటలైజేషన్ 76.92శాతం. మొత్తంగా 1,86,563 ఈ ఎప్ లను బిఎల్ ఓల ద్వారా వెరిఫై చేశారు. వాటిలో 1,13,516 మంది ప్రొజెనీగా, 65,581 మంది సెల్ఫ్‌గా మ్యాప్ అయ్యారు. 10,767 యుఈఎప్ డెత్ కేసులు, 31,289 మంది పర్మినెంట్ షిఫ్టింగ్, 14,114 మంది యుఈఎప్ అబ్సెంట్ గా నమోదయ్యారు. ఈ రిపోర్టును 056–తాండూరు సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు ఐఎన్ సి విడుదల చేశారు.

# గోవులను రక్షించుకునే బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉంది

## బంట్వారం సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి

## ప్రజలకు పలు సూచనలు

**బంట్వారం ఆగస్ట్ (10 జనం సాక్షి)** బంట్వారం మండల కేంద్రంలో గత కొన్ని రోజులు క్రితం గోవులను దొంగలు దొంగులించుకుపోవడంతో బంట్వారం ఎస్ ఐ విమల గ్రామ ప్రజలకు పలు సూచనలు చేసింది. రాత్రి సమయంలో అనుమానాస్పద వ్యక్తులు “దొంగలు” ఎవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్టు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని కోరడంతో బంట్వారం సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం అనే నేను రాత్రి 10 గంటల నుండి 2 గంటల వరకు వీధుల్లో తిరుగుతూ గోవుల సంరక్షణకై పాటుపడుతున్నానన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి తన గోవులను జాగ్రత్తగా చూసుకోవాలని , గోవులను వారి ఇంటి ఆవరణలో రక్షణ కల్పించాలనీ సూచించారు. గోవులను రక్షించుకునే బాధ్యత గ్రామ ప్రజలందరిపై పై ఉందని, వారి గోవులను గ్రామ ప్రజలు తాడులతో ఇళ్ల ముందు కొటశీలలో కట్టేసుకోవాలని సూచించారు.





# రాజేంద్రనగర్ భూబాధితులకు తీన్మార్ మల్లన్న భరోసా

**రాజేంద్రనగర్,ఆగస్టు10(జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేద కుటుంబాల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వారికి అండగా నిలుస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. పేదల భూముల్లో ఇంచు కూడా పోనివ్వబోమని స్పష్టం చేశారు. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోకూడదని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, కొందరు పోలీసులు పేదలను వేధిస్తున్నారని మల్లన్న ఆరోపించారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే బాధ్యులపై హైకోర్టులో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆపద సమయంలో అర్ధరాత్రైనా తనకు ఫోన్ చేస్తే బాధితుల వద్దకు వస్తానని భరోసా ఇచ్చారు. భూ సమస్యపై సైబరాబాద్ సీపీ, హోం సెక్రటరీ, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని మల్లన్న స్పష్టం చేశారు.

# పట్టపగలే అక్రమ ఇసుక రవాణా.. అధికారుల నిఘా ఏదీ.?

## సీసీ కెమెరాల్లో రికార్డవుతున్నా చర్యలు శూన్యం

## రోజుకు ఐదారు ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నారంటూ స్థానికుల ఆరోపణలు

## మంచెన్‌పల్లి నుంచి నాగసముందర్‌కు యథేచ్ఛగా రవాణా?

## ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజల డిమాండ్

**ధారూర్,ఆగస్టు10(జనంసాక్షి) :** మండలంలోని నాగసముందర్ గ్రామానికి మంచెన్‌పల్లి వైపు నుంచి పట్టపగలే ఇసుక తరలింపు జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ సుమారు ఐదు నుంచి ఆరు ట్రిప్పుల వరకు ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని,అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టపగలే రవాణా.. నిఘా ఏదీ.?**

ఇసుక రవాణా రహస్యంగా కాకుండా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక తరలింపు నిబంధనలకు అనుగుణంగా జరుగుతోందా.? వాహనాలకు అనుమతులు ఉన్నాయా.? ఇసుక తవ్వకాలకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా.? అనే అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు.



**రోజుకు ఐదారు ట్రిప్పులంటూ ఆరోపణలు**

మంచెన్‌పల్లి నుంచి నాగసముందర్ వైపు రోజూ ఐదారు ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేయాలి**

నాగసముందర్ గ్రామంలో ఇసుక వాహనాల రాకపోకలకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్‌ను అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక తవ్వకాలు,రవాణా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. వాహనాల అనుమతులు,ఇసుక రవాణా పర్మిట్లు, తవ్వకాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నాగసముందర్‌లో కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఇసుక రవాణాపై ధారూర్ మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# శ్రీ కాళికామాత పల్లకి సేవలో డాక్టర్ సంపత్ కుమార్

**తాండూరు అగస్టు 10(జనంసాక్షి) :** పట్టణంలో కొలువై ఉన్న శ్రీ కాళికాదేవి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలలో భాగంగా జరిగిన పల్లకి సేవలో ప్రముఖ వైద్యులు, ప్రజా నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారి పల్లకిని భక్తి శ్రద్ధలతో మోస్తూ, భక్తులతో కలిసి బోలో కాళికా మాత కి జై” అంటూ నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి దయ వల్లే మన ఊరు, మన ప్రజలు సుభిక్షంగా ఉండాలి. ప్రజలందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని అమ్మవారిని ప్రార్థించాను. ఇలాంటి సాంప్రదాయాలు మన సంస్కృతికి గుర్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతరకు వచ్చిన ప్రజలకు ఏర్పాటు చేశారు. ఎలా ఉన్నాయని తెలుసుకున్నారు. భక్తులంతా అమ్మవారి ఆశీర్వాదం పొంది, జాతరను విజయవంతం చేశారు.

